

బాలనగర్ గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



బాలనగర్ గ్రామంలో భారీ ర్యాలీ



బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించిన మహిళలు

# ఆగం కావద్దు .. ఆలోచించి ఓటేయాలి

- బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ పక్కా
- ఇంటింటికీ సంక్షేమ పథకం చేరింది
- అభివృద్ధి చూసి ఓర్వ లేకనే ప్రతిపక్షాల విమర్శలు
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- ప్రచారంలో బీఆర్ఎస్‌కు నీరాజనం



మెదక్ మండలం రాజ్‌పల్లి గ్రామంలో గిరిజన మహిళలతో డ్యాన్స్

మెదక్ రూరల్, నవంబర్ 19: రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకం చేరని ఇల్లు లేదని, ఆగం కావద్దని.. ఆలోచించి ఓటేయాలని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ మండలంలోని వెంకటపూర్, రాజ్‌పల్లి, తిమ్మక్కపల్లి, బాలనగర్, సంగాయిగూడాతండా, జనకంపల్లి, చిట్యాలా, పెద్దబాయి తండాల్లో మెదక్ బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి గ్రామాల్లో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో ర్యాలీగా వెళ్లి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానికులు పద్మాదేవేందర్‌రెడ్డికి శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. పద్మాదేవేందర్‌రెడ్డిని మహిళలు ఆడబిడ్డగా ఆదరించి పసుపు కుంకుమలు అందజేశారు. ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎప్పటిలానే ఓట్లు దండుకునేందుకు మోసపూరితమైన మ్యానిఫెస్టోను ప్రకటించదన్నారు. 24 గంటలు కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్‌కు ఓటేస్తారో, 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటేస్తారో ఆలోచించుకోవాలన్నారు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుని సాగు నీరు పారించుకోవాలని చెబుతున్న వారి మాటలు నమ్మితే రైతులు ఆగమవుతారన్నారు. ఇది సాధ్యం అవుతుందా అని ప్రశ్నించారు. ఇలాంటి కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూములు రెగ్యులరైజ్ చేస్తామన్నారు.

### మహిళ లకు సౌభాగ్యలక్ష్మితో అండ

సౌభాగ్యలక్ష్మి పథకం మహిళలకు అండగా ఉంటుందని, అర్హులైన మహిళలకు నెలకు రూ.3వేలు, రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. వృద్ధులకు ఆసరా పింఛన్ రూ.5016 పెంచుతామన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి హన్మంత్‌రావు మెదక్ ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. 13 ఏండ్ల నుంచి ప్రజలకు దూరం ఉండి ఎన్నికల ముందువచ్చి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాడని, ఎన్నికలు వస్తున్నాయంటేనే వచ్చే వాళ్లను నమ్మొద్దని అన్నారు. మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే మీ బిడ్డ కావాలా, పరాయి వాళ్లు కావాలా, ఒక్కసారి మీరే ఆలోచించుకోవాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌కు మెదక్ నియోజకవర్గం ప్రజల గురించి ఏమి తెలుసని ప్రశ్నించారు. స్వరాష్ట్రంలో తెలంగాణ గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న జీవితాన్ని బాగు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ పాలనలో మెదక్ అభివృద్ధి ఎంతో జరిగిందన్నారు. ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్ తదితర కార్యక్రమాలు, దళితులకు దళితబంధు తదితర పథకాలను చేపట్టి దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు.

### గిరిజన సంప్రదాయ దుస్తుల్లో ఎమ్మెల్యే

మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి మండలంలోని బాలనగర్‌తండా, తిమ్మక్కపల్లి, సంగాయిగూడ తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పద్మాదేవేందర్‌రెడ్డికి పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి గిరిజన మహిళల సాంప్రదాయ దుస్తులతో ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం గిరిజన మహిళలతో కలిసి పాటలు పాడుతూ ఆడారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తిమ్మనగర్, తిమ్మక్కపల్లి తండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరారన్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, మెదక్ ఎంపీపీ యమున, వైస్ చైర్మన్ ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, మెదక్, మాచవర పీఏసీఎస్ చైర్మన్ చిలుముల హన్మంత్‌రెడ్డి, సీతారామయ్య, రైతు బంధు మండల అధ్యక్షుడు కిష్టయ్య, సర్పంచ్‌లు రాజ్యలక్ష్మి, ప్రేమలత, వికాస్‌కుమార్, వెంకటేశం, తులసీరవి, సిద్దాగౌడ్, నాయకులు ఎలక్షన్‌రెడ్డి, జయరాంరెడ్డి, సాంబశివరావు, రాములు, శ్రీనివాస్, వెంకటేశం, మోహన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలవి పచ్చి అబద్ధాలు

- బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన
- ఆచరణసాధ్యంకాని ఆరు గ్యారెంటీలు
- పదవులు పొందడానికే అబద్ధాల ప్రచారం
- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మాసాయిపేట ప్రచారంలో మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న సునీతాలక్ష్మారెడ్డి



మాసాయిపేట మహిళలతో మాట్లాడుతున్న నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

వెల్దుర్తి, నవంబర్ 19: రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మాసాయిపేట, మండలంలోని స్టేషన్ మాసాయిపేట, అచ్చంపేట, హకీంపేట గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతిపక్షాల పాలనలో ఏనాడు గుర్తుకు రాని పథకాలను నేడు అమలుచేస్తామని అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడుతూ అందరిని ఆదుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ పథకాలను రద్దు చేయాలని, సంక్షేమాన్ని ఆడ్డుకుంటూ కోర్టుల్లో కేసులు వేసిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు లక్షల కోట్లతో పథకాలు అమలుచేస్తామంటూ రాజకీయ నాటకాలు ఆడుతున్నారన్నారు. మహిళలు, యువతులు, కులవృత్తుల వారికి, రైతులు, వ్యాపార, వాణిజ్య రంగాలతో పాటు పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉపాధి వంటి ఎన్నో పథకాలను అందిస్తూ అందరిని ఆదుకుంటున్నారన్నారు. కేవలం పదవులు పొందేందుకు కాంగ్రెస్, బీజేపీల నాయకులు మాయమాటలు చెబుతున్నారన్నారు. ఎన్నికల అనంతరం మళ్లీ ప్రజలకు వారి ముఖాలు కనిపించవన్నారు. ప్రతిపక్ష పార్టీల హైకమాండ్ ఢిల్లీలో ఉన్నదని, వారు ఏది చెబితే ఇక్కడ ఉన్నవారు అది చేయాలని, ఇక్కడి ప్రజల పరిస్థితులు, అభివృద్ధి, సంక్షేమం ఢిల్లీ వాళ్లకు ఏం తెలుస్తుందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ అని, రాష్ట్ర ప్రజలే బీఆర్ఎస్‌కు హైకమాండ్ అని, ప్రజల అభీష్టానికి అనుగుణంగా సీఎం కేసీఆర్ పరిపాలనను అందిస్తారన్నారు. ఇప్పటికే ఎవరికీ సాధ్యం కాని పథకాలను అమలు చేస్తూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. మరోసారి కారుకు ఓటు వేసి గెలిపించి మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేస్తే సంక్షేమ పథకాలు ముందుకు సాగుతాయన్నారు.

### భారీగా తరలివచ్చిన మహిళలు

మాసాయిపేట ప్రచారం సందర్భంగా మహిళలు భారీగా తరలివచ్చారు. గులాబీల జెండాలే రామక్క.. పాటకు మహిళలు కోలాటం ఆడారు. సునీతాలక్ష్మారెడ్డి కూడా వారితో కలిసి కోలాటం ఆడారు. మహిళలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలు వింటూ వారితో కలిసి ముందుకు నడిచారు. అందరితో కలిసిమెలిసి ప్రచారం నిర్వహించగా అడుగడుగునా బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు డప్పుచప్పుళ్లు, పటాకులు కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ సిద్దిరాంలుగౌడ్, మాజీ సర్పంచ్ నాగరాజు, నాయకులు శ్రీనివాస్, పవన్, రమేశ్, దుర్గాపతి, నారాయణ చారి, అశోక్, స్టేషన్‌శ్రీను, శ్రీనునాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు